ఆలయానికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు


ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి 25 హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రభుత్వ విప్ గంప గోవర్ధకు ఆదేశాల మేరకు శనివారం ఏర్పాటు చేసినట్టు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బొమ్మిడి రామ్‌రెడ్డి తెలిపారు. దేవాలయం, భక్తుల అవసరాలను గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించిన విప్ గంపగోవర్ధన్‌కు, సహకరించిన ఎంపీపీ దశరథ్‌రెడ్డికి, ప్రధాన కార్యదర్శి బుచ్చి రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్, తదితరులు ఉన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

ఆదివారం 12 ఫిబ్రవరి 2023

ఆలయ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన యజ్ఞంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువుదీరిన ఉమా సంగమేశ్వరుడికి వేద పండితుల మంత్రోచ్చారనాల మధ్య అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడితో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం తహసీల్దార్‌గా మమతకు బాధ్యతలు స్వీకరింపజేస్తున్న ఎమ్మెల్యే

మండలంతో మరింత సౌలభ్యం

- సాలూర మండలాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం కావడంతో సమీప గ్రామాల వారికి మరింత సౌలభ్యం కానుందని ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అన్నారు. బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన సాలూరు మండలాన్ని శనివారం ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ప్రారంభించారు. మండల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ కు , అధికారులకు, ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులు పూలు జల్లుతూ బ్యాండ్ మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సాలూర మండల తొలి తహసీల్దార్‌గా మమతతో బాధ్యతలు స్వీకరింపజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాలూరు మండల కేంద్రం ఏర్పాటు కావడం అందరికీ ఆనందంగా ఉందని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం కొత్త మండలాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో సాలూరు మండలం నూతనంగా ఏర్పడిందని తెలిపారు. కావున సాలూర మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీపీ బుద్దే సావిత్రి, సర్పంచ్ చంద్రకళ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయి, బోధన్ తహసిల్దార్ వరప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ షకీల్, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మన్ పల్లె జనార్ధన్, గ్రామ పెద్దలు వెంకట పటేల్, సురేష్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయసేవా సంస్థకు
పౌరసమాజం మరింత ప్రోత్సాహం ఇవ్వాలి

- లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌తో అర్హులైన ముద్దాయిలకూ ఉచిత న్యాయ సేవలు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతిరోజు ప్రజాన్యాయపీఠాలు నిర్వహిస్తూ, న్యాయార్థులతో మమేకమవుతన్న న్యాయసేవ సంస్థకు మరింత ప్రోత్సాహం పౌరసమాజం అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల కోరారు. చాలా పౌరవ సేవలు పౌరులకు ప్రభుత్వ శాఖల ద్వారా లభిస్తున్నట్లు న్యాయసేవలు కూడా న్యాయవ్యవస్థ తరఫున అందజేస్తున్నట్లు ఆమె గుర్తు చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి ప్రసంగించారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులను ఫిర్యాదుదారులు, బాధితుల మధ్య రాజీకుదిర్చి సమాజంలో సుహృద్భావ సామాజిక మార్పునకు కారణం కాగలిగామని తెలిపారు. సివిల్ వివాదాలను కక్షిదారుల ఉమ్మడి అభిమతం మేరకు అవార్డులు జారీచేసే దీర్ఘకాలిక పరిష్కారాన్ని సూచించగలిగామని ఆమె వెల్లడించారు. న్యాయసేవ సంస్థ న్యాయ సంబంధిత అంశాలే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఫలాలను జాతీయ న్యాయప్రాధికార సంస్థ నాల్సా ఆదేశాల మేరకు ప్రభుత్వ శాఖల తోడ్పాటుతో ప్రజల ముంగిటికి తీసుకు వెళ్లగలుగుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థులుకు న్యాయవిజ్ఞాన సదస్సులు, సమావేశాల ద్వారా చట్ట సంబంధిత విషయాలు తెలియజేస్తున్నట్లు జిల్లాజడ్జి సునీత తెలిపారు.



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

నూతనంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌ను ప్రారంభించుకుని నేరారోపణలు ఎదుర్కొంటున్న అర్హులైన ముద్దాయిలకు ఉచిత న్యాయసహాయం అందిస్తూ నూతన ఒరవడికి ఓనమాలు దిద్దుకున్న విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల దీర్ఘకాలిక రుణాలను తిరిగి చెల్లించడంలో రుణ గ్రహీతలు సహకరిస్తున్నారని దీని మూలంగా జాతీయ బ్యాంకులు ఆర్థికంగా లాభపడుతు జాతి పురోభివృద్ధికి సహాయకారిగా నిలుస్తున్నాయని ఆమె తెలిపారు.

అదనపు జిల్లా జడ్జిలు శ్రీనివాసరావు, షౌకత్ జహాన్ సిద్దికి మాట్లాడుతూ అందరికి న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలీసులు తమ బాధ్యతగా ప్రతి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో సహాయ కారులుగా ఉన్నామని నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు భవ్య, సౌందర్య, గిరిజ, బార్ అధ్యక్షుడు ఎర్రం గణపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీదేవి, లీగల్ ఎయిడ్ డిప్యూటీ కౌన్సిల్ ఉదయ కృష్ణ, ప్యానల్ న్యాయవాదులు మానిక్ రాజు, జగన్ మోహన్ గౌడ్, మానస, ఝాన్సీ, ప్రవీణ, ఝాన్సీ నాయక్ కక్షిదారులు, పోలీసులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజీకుదిర్చి కేసు పరిష్కారం చేసిన పత్రం అందజేత

సిమెంట్ స్తంభం ఏర్పాటు

- నవతెలంగాణ కథనానికి స్పందించి మార్చిన విద్యుత్‌శాఖ


సిమెంట్ స్తంభం ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌శాఖ సిబ్బంది



నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని కుమార్‌గల్లీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఇనుప స్తంభం ప్రమాదకరంగా ఉండటంపై 'విద్యుత్‌పోల్‌ను తొలగించండి' శీర్షికతో నవతెలంగాణలో శుక్రవారం కథనం ప్రచురించడంతో విద్యుత్ శాఖాధికారులు స్పందించారు. శనివారం ఇనుప స్తంభాన్ని తొలగించి సిమెంట్ పోల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సంకీర్త్, లైన్ ఇన్స్‌పెక్టర్ బాలరాజ్, లైన్‌మెన్ మాణిక్యం, రవిచంద్ర, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జీపీ కార్మికుల పాదయాత్ర

- విజయవంతం చేయాలి : సీఐటీయూ



పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-నవీపేట్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నేటి నుంచి చేపట్టనున్న పాదయాత్ర పోస్టర్‌లను శనివారం నవీపేట్‌లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు పాలకుర్తిలో ప్రారంభించి ఫిబ్రవరి 28వ తేదీ హైదరాబాద్ ఇందిరాపార్క్ వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.25,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత, మల్టీ పర్పస్ విధానం రద్దు, జీవో నెంబర్ 51 తొలగింపు లాంటి డిమాండ్లతో పాటు ఇళ్ల స్థలాల కేటాయింపు దళిత గిరిజన బంధు కార్మికులకు అమలు కోసం పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. పంచాయతీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆంజనేయులు, రాములు, గంగాధర్, గంగామణి తదితరులు ఉన్నారు.

గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

గ్రూప్ పోటీ పరీక్షలకు షెడ్యూలు కులాల (ఎస్సీ) అభ్యర్థులకు అభ్యర్థులకు ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్టు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత వచ్చిన 100 మంది అభ్యర్థులకు అవకాశం ఉందని, అభ్యర్థులకు కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు ప్రతిరోజు విద్యార్థికి 75 రూపాయలు, 1500 రూపాయలు గల స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్‌లోని సంబంధిత కార్యాలయంలో 113 గల రూమ్ నెంబర్ ధ్రువపత్రాలు అందజేయాలని, ఈ నెల 14వ తేదీ గడువని, ఆ లోగా వచ్చిన వారికే అవకాశం ఉందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆశావర్కర్ మృతి

- విధులు చేపట్టి వెళ్తుండగా ఘటన
- పదేండ్లుగా సేవలు.. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-పిట్లం

బైక్ అదుపుతప్పి ఆశా వర్కర్ మృతిచెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిల్లర్గి-పారెడ్‌పల్లి సరిహద్దులో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. పెద్దకొడప్‌గల్ మండలంలోని కాటేపల్లి తండాకు చెందిన సునీత (35) ఆశ వర్కర్‌గా 10 సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం కాటేపల్లిలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనగా.. సాయంత్రం కాటేపల్లి తండాకు చెందిన రజియాబాయి అనే గర్భిణికి పురిటినొప్పులు రావడంతో ప్రసవం కోసం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లింది. ప్రసవం అనంతరం మారునాడు తన ఇంటికి వెళ్లేందుకు బాన్సువాడ నుంచి ఆర్టీసీ బస్సులో చిల్లర్గిగేట్ వద్దకు వెళ్లింది. అనంతరం కుటుంబీకులు వచ్చి బైక్‌పై తీసుకెళ్తుండగా.. బైక్ అదుపుతప్పి పడటంతో సునీత కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది. కాగా మృతురాలికి 8 సంవత్సరాలలోపు ఇద్దరు బాలురు , ఇద్దరు బాలికలు ఉన్నారు. ఆశా వర్కర్‌గా 10 ఏండ్లుగా నిస్వార్థంగా సేవ చేస్తున్న ఆమె విధి నిర్వహణలో భాగంగా ఆస్పత్రికి వెళ్లి తిరిగిస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని, ఆమె కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


సునీత(ఫైల్)

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో
48 దుకాణ సముదాయాలు

- సకాలంలో నాణ్యతతో పనులు చేపట్టాలి : మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. 2 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ నిర్మాణం పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. మొత్తం 48 షట్టర్‌ల నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. వీటిలో 22 నాన్ వెజ్, 26 షట్టర్లు వెజిటబుల్ మార్కెట్ కోసం నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు 4, 5 నెలలో పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట మున్సిపల్ ఏఈ వినోద్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ముత్తి రాములు, బిఆర్ఎస్ నాయకులు లింగం, కాంట్రాక్టర్ వేణు, తిమ్మాపూర్ సర్పంచ్ మామిడి దామోదర్ తదితరులు ఉన్నారు.


నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, నాయకులు

సాగునీటి కోసం అర్ధరాత్రి పడిగాపులు

- నిజాంసాగర్ కాలువ వద్ద వంతు కోసం రైతుల పాట్లు
- సరిపడే సాగునీరు ఇవ్వాలని డిమాండ్
- కరెంట్ లేక బోర్లూ పోయడం లేదని ఆవేదన


తమ వంతు నీటి కోసం అర్ధరాత్రి వేళ నిజాంసాగర్ కాలువ వద్ద రైతుల పడిగాపులు

నవతెలంగాణ-బోధన్

విత్తనం నాటింది మొదలు పంట చేతికి వచ్చేందుకు రైతులు పడే కష్టం ఇంత అంతా కాదు. పంటను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అనేక పాట్లు పడుతున్నారు. బోధన్ డివిజన్‌లో నిజాంసాగర్ కాలువ నీటి కోసం రైతులు అర్ధ రాత్రుల్ల వేల పడిగాపులు కాస్తున్నారు. పంటకు సరిపడా నీటిని అందించేందుకు తమ వంతు కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. కనీసం బోరునీటితోనైనా పంటలకు నీరు పెడదామనుకుంటూ కరెంట్ ఎప్పుడు వస్తదో.. ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. నిజామాబాద్ జిల్లా సాలూర మండలం సాలూరు క్యాంప్ శివారులో నిజాంసాగర్ కెనాల్ పరిధిలోని సబ్ డివిజన్ 14 నెంబర్ కెనాల్ వద్ద రైతులు అర్ధరాత్రి వేల తమ పొలాలకు నీటిని పారిచేందుకు తమ వంతు కోసం ఎదురుచూస్తున్నారు.

వివరాలు మెయిన్‌లో..

కరెంట్ బిల్లుతో షాక్

- జీపీకి ఏకంగా రూ.11.41 కోట్ల బిల్లు

నవతెలంగాణ-మాచారెడ్డి(భిక్కనూర్)

సాధారణంగా కరెంట్ సరఫరా అవుతున్న విద్యుత్ వైర్‌లను ముడితే షాక్ వస్తుంటది. కానీ విద్యుత్‌శాఖ అధికారుల తీరుతో బిల్లులను చూసి షాక్‌కు గురికావాల్సి వస్తుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ వాటర్‌బిల్లు నెలకు ఐదారు వేల రూపాయలు వస్తుంటది. కానీ ఈ నెలలో ఏకంగా 11 కోట్ల 41 లక్ష 63 వేల 672 రూపాయలు వచ్చింది. కరెంటు బిల్లు చూసి అవాక్కైన గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కరెంట్ బిల్లుపై మాచారెడ్డి ఏఈ వెంకటరమణ చారిని "నవతెలంగాణ" వివరణ కోరగా ఐఆర్ స్కానింగ్‌లో పొరపాటు జరిగిందని, టెక్నికల్ సమస్య వల్ల పొరపాటుగా 11 కోట్ల రూపాయల బిల్లు వచ్చిందని తెలిపారు. దానిని ఈఆర్‌ఓ ఆఫీస్‌లో సరిచేసి 6682 రూపాయల విద్యుత్ బిల్లును పంచాయతీ కార్యదర్శికి అందజేసినట్టు తెలిపారు. కొన్ని సందర్భాలలో టెక్నికల్ సమస్య వల్ల పొరపాటు జరగడం సహజమని దానిని ఈఆర్‌ఓ ఆఫీస్‌లో సరి చేస్తున్నట్టు తెలిపారు.


LD: 5.00 PH:3
STR CODE :77
POLE NO :KTP-2/3/B
READ MON STS
PS:18817352 03/02/2023 0
PV: 2101 02/01/2023 01
KWH UNITS: 18815252
RMD : 0.05
UNITS:18815252 AVG:18227
MNo: 7478704 CAP:10
TC seal:N
MF:1.00 PF:0.00
ENERGYCHARGES: 112891504
FIXED CHARGES: 160.00
CUST CHARGES : 120.00
ED : 1128915.1
ED INT : 1.80
ADDL CHARGES : 1376.20
ACD SURCHARGE: 133.20
ROUND AMOUNT : -0.00
TOTAL AMOUNT : 114022208
AS ON:01-04-22: 0.00
AFTER:01-04-22:141460.61
NET AMOUNT : 114163672
ACD DUE : 8716.00

రూ 11.41 కోట్ల బిల్లు

చారిత్రక వారసత్వ కట్టడాలు పరిరక్షించుకోవాలి

- రాష్ట్ర మైనారిటీ కమిషన్ సలహాదారులు ఏకేఖాన్
- దోమకొండ కోటలో ఉర్దూ సాహిత్య కవి సమ్మేళనం


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మైనారిటీ కమిషన్ సలహదారు ఏకే ఖాన్

నవతెలంగాణ-దోమకొండ

చారిత్రక వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ సలహాదారులు ఏకే ఖాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో సంస్థాన వారసులు కామినేని అనిల్ శోభన ఆధ్వర్యంలో శనివారం ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ సాహిత్యానికి గతంలో దోమకొండ సంస్థానం వారి ఆధ్వర్యంలో ఉర్దూ సాహిత్యానికి అందించిన సేవ ముఖ్యంగా రాజరాజేశ్వర రావు ఆరు భాషలలో తెలంగాణ సాహిత్యానికి అందించిన సేవలపై వక్తలతో సమావేశం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో..

పోరాట ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంపు

- మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ


మాట్లాడుతున్న ఎస్ రమ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచుతూ జీవో జారీ చేసిందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల విజయోత్సవ సభను శనివారం నిర్వహించారు.


హాజరైన మధ్యాహ్న భోజన కార్మికులు

వివరాలు మెయిన్‌లో..

శక్తి కేంద్రాల కర్నల్ సమావేశాలు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని రావుట్ల, న్యావనంది, చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, కొండూరు గ్రామాలలో శక్తి కేంద్రాలలో భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాగోస బీజేపీ భరోసా సంకల్పంతో శక్తి కేంద్రాల కర్నల్ సమావేశాలు శనివారం నిర్వహించారు. ముందుగా ఆయాగ్రామాలలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విఫలం గూర్చి చర్చించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా కంచెట్టి గంగాధర్, అందాపూర్ రాజేష్, దినేష్ కులచారి, నక్క రాజేశ్వర్, అల్లూరి రాజేశ్వర్, గోవింద్, రంజిత్, సంద్ర శంకర్, రాజు, శ్రీనివాస్, లింబాద్రి, ఆయాగ్రామాల శక్తి కేంద్రాల ఇంఛార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఏసీపీని కలిసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఏసీపీగా నియమితులైన కిరణ్ కుమార్‌ను నిజామాబాద్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మార ప్రభు శనివారం నిజామాబాద్ ఏసీపీ కార్యాలయంలో స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఘనంగా శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు.

వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్‌లో కోత

- తెలంగాణ రైతు సంఘం
- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కాపీల దహనం



ఆర్మూర్ : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



నవీపేట్ : బడ్జెట్ ప్రతుల దహనం

నవతెలంగాణ-ఆర్మూర్/నవీపేట్

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కోతలు విధించడం దుర్మార్గమన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నప్పటికీ కేంద్రం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని, వరి, పత్తి, సోయా, పప్పులు, వేరుశనగ లాంటి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంలో 2023-24 సంవత్సరానికి పంట రుణాల కింద 18 లక్షల కోట్లు రుణాలు ఇస్తామని ప్రకటించారని, గతంలో 16 లక్షలు ప్రకటించిన ఆర్థికమంత్రి ప్రకటన పత్రికలకే పరిమితం అయిందన్నారు. రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వల్ల బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని అన్నారు. మార్కెట్‌లలో కనీస మద్దతు ధరలు అమలు జరగడం లేదని, యేటా రైతులు వేల కోట్లలో నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు సంస్థలు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కై రైతులను దివాళా తీయిస్తున్నాయని చెప్పారు. ఈ పరిస్థితులను గమనించి వ్యవసాయం, ఉపాధి హామీకి బడ్జెట్‌ను పున:పరిశీలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సిద్దల నాగరాజు, కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు జాదవ్‌రాజు, భామండ్ల రవి, రాము, బాలేరావు పాల్గొన్నారు.

నవీపేట్ : వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అతి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను మండల కేంద్రంలో శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి కేవలం రూ.71,378 కోట్లు మాత్రమే అంటే 3.2 శాతం మాత్రమే కేటాయించి రైతులకు నష్టం కలిగిస్తూ కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్ర జరుగుతుందని విమర్శించారు. అతివృష్టి, అనావృష్టి వచ్చినప్పుడు కేంద్రమే వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని అటువంటి అప్పుడు నిధులు లేక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున వెంటనే బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అవసరమైన నిధులను కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో మెగావత్ రామ్ సింగ్, బిక్షపతి, కిషన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ భవనాన్ని పరిశీలించిన జెడ్పీ చైర్మన్



పనుల వివరాలను తెలుసుకుంటున్న జెడ్పీచైర్మన్

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా జెడ్పీ చైర్మన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అన్నీ హంగులతో రూ.5.70 కోట్లతో ప్రభుత్వ పాఠశాలను నిర్మిస్తున్నామని రాబోయే జూన్ నుంచి స్కూల్ ఇందులోనే ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం మాజీ సొసైటీ చైర్మన్ రమణారావు కుమారుడు దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్‌రావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, పాఠశాల కమిటీ చైర్మన్ దత్తాద్రి, బారాస నాయకులు లక్ష్మీనారాయణ, అబ్బులు, ఉపాధ్యాయులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు నలంద పాఠశాలలో ఐఐటీ ఫౌండేషన్ 'కె సెట్' పరీక్ష

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్ నందు కే సెట్ లెవెల్ 2 పరీక్షను ఈ అభ్యాస హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నలంద కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 350 మంది విద్యార్థులు వివిధ జిల్లాల నిజామాబాద్, మెట్‌పల్లి, జగిత్యాల్, చందూర్, కోరుట్ల, బోధన్, కామారెడ్డి, కథలాపూర్ నుంచి పరీక్షకు హాజరుకానున్నట్టు వారు తెలిపారు.

వంతుల వారీగా.. భోజనం వడ్డన



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ విద్యానగర్‌లో గల జ్యోతిబాపూలే బీసీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం, రాత్రి వేళల్లో బాలికలతోనే భోజనాన్ని వడ్డిస్తున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే బాలికలతో భోజనాన్ని గత కొన్ని నెలల నుంచి వంతుల వారీగా పిల్లల చేత చేయించడం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. గురుకుల పాఠశాలలో ఏజెన్సీ వారు బాలికలందరికీ భోజనాన్ని వడ్డించాలి. దీనికి విరుద్ధంగా ఏజెన్సీ వారు ఒక ఉపాధ్యాయురాలు అక్కడనే ఉండి 400 మంది బాలికలకు భోజనాన్ని వడ్డించేలా పర్యవేక్షించడం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు అయినా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రద్ధ తీసుకొని ఏజెన్సీ వారితో వడ్డించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్ఫూర్తిదాయకం 'తెలంగాణ దారిదీపాలు'



పరిచయ సభలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ దారి దీపాలు పుస్తకం భవిష్యత్ తరాలకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఉద్యోగార్థులకు ఉపయుక్తమైన గ్రంథమని ఈ గ్రంథ రూపకల్పనలో అందులో నిజామాబాద్‌లోని మహనీయులకు చోటు కల్పించడం ఆనందదాయకమని ప్రముఖ కవి వీ నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నర్సింగ్‌పల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోని విశ్వవేదికపై జరిగిన తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి సారథి డాక్టర్ గంటా జలంధర్‌రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన తెలంగాణ దారి దీపాలు మొదటి సంచిక పరిచయ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహనీయుల జీవితాలను గ్రంథస్తం చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తిదాయకమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆకాశవాణి సంచాలకులు సూర్య ప్రకాశ మాట్లాడుతూ.. ప్రతి ప్రాంతానికి సమాజానికి చరిత్ర ఉంటుందని దాని వెనుక త్యాగం ఉంటుందని వాటిని అవగతం చేసుకుంటే జీవితం ఫలవంతంగా సాగుతుందని ఈ దారి దీపాలు పుస్తకం ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ గ్రంథంలో పేర్కొన్న నంబి శ్రీధర్‌రావు, సేనాపతి భాష్యకాచార్యులు, యాదగిరి ఆచార్యులు, సీహెచ్.మధు, ఆరెట్టి నారాయణ, చిందుల నీలమ్మ, లోకమలహరి దారి దీపాలకు చోటిచ్చిన తెలంగాణ భాష సంస్కృతిక మండలి అధ్యక్షులు గంటా జలంధర్‌ను అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ మనుషులలోని మంచిని గుర్తించడం, త్యాగ గుణా న్ని విస్తరింప చేయడం చరిత్ర లక్షణమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన తెలియజేసిన గంటా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఈ పుస్తకం తీసుకురావడానికి సౌజన్యమూర్తి సాగర్ సిమెంట్స్ ఎండీ డాక్టర్ ఆనంద్‌రెడ్డి, వ్యాసకర్తలతో పాటు ఎందరో సహకరించారని కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నరాల సుధాకర్, సాయిబాబు, వీపీ చందన్‌రావు, దారం గంగాధర్, ప్రణవి, రజిత, డాక్టర్ సరోజినీ వింజామార, డాక్టర్ తల్లా వజ్జల మహేశ్ బాబు, డాక్టర్ బలాష్ మల్లేష్, కాసర్ల నరేష్, నరసింహస్వామి, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి, భరత్, తొగర్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామంలో లబ్దిదారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును శనివారం అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన గంగు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పందించి ప్రభుత్వం నుంచి రూ.55వేల చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును సర్పంచ్ దయ్య దేవయ్య చేతుల మీదుగా లబ్దిదారు ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం చెక్కు మంజూరుకు కృషి చేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి లబ్ధిదారు గంగు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు గంగాధర్, సింగిల్‌విండో చైర్మన్ బడాల రమేష్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సాగౌడ్, కొత్త చెరువు తండా సర్పంచ్ లకావత సంతోష్, వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగరాజం, రేషన్ డీలర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్



క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థుల సృజనాత్మకను వెలికితీయడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ అన్నారు. శనివారం తెలంగాణ యూనివర్సిటీలో క్విజ్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ 4వ మహాసభల సందర్భంగా విద్యార్థుల కోసం, వారి సృజనాత్మకను వెలికి తీయడం కోసం క్విజ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్స్‌ను విడుదల చేశారని, కానీ యూనివర్సిటీ విద్యార్థులకు ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం యూనివర్సిటీలను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని విఘ్నేష్ సూచించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం కోసం ప్రాజెక్టర్ క్లాస్‌లను ప్రారంభించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ క్విజ్ పోటీలలో కామర్స్ విద్యార్థులు మొదటి బహుమతి ఏం. కామర్స్‌కు చెందిన విద్యార్థులు (శ్యామ్, యాదగిరి, గోపాల్) రెండవ బహుమతి లా విద్యార్థులు (అంజి, మహేష్, మస్తాన్)లు గెలిచారని క్విజ్ మాస్టర్ రాజేందర్ తెలిపారు. వీరందరికీ ఈ నెల ఫిబ్రవరి 16న జరిగే యూనివర్సిటీ బహిరంగ సభ సందర్భంగా ప్రైజ్‌మనీ అందించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు సాయిప్రసాద్, నాయకురాలు సంధ్యరెడ్డి, నాయకులు జి.శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రొఫెసర్ విశాల్‌కు సన్మానం



డాక్టర్ విశాల్‌ను సన్మానిస్తున్న పలువురు వైద్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ సీనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ నేషనల్ డైరెక్ట్ కౌన్సిల్ మెంబర్‌గా నిజామాబాద్ నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ ప్రొఫెసర్ విశాల్ ఆకుల గెలుపొందిన సందర్భంగా విజయోత్సవ సన్మాన సభను శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ జీవన్‌రావు, డాక్టర్ డి.ఎల్.ఎన్. స్వామి, డాక్టర్ కే సుభాష్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ నీలి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో 5వ తరగతి బ్యాక్‌లాగ్ సీట్లకు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 2023-24 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశలకై ప్రకటన వెలువడిందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల జిల్లా సమన్వయ కర్త బి.సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. 06 మార్చి 2023 లోగా ఏదేని ఇంటర్నెట్ సెంటర్‌లలో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సంగీత సూచించారు. 6,7,8,9వ తరగతులలో ఖాళీ సీట్లకు కూడా ప్రకటన వెలువడిందని, అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని ఈ ఖాళీ సీట్లకు 07 మార్చి 2023లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 5వ తరగతికి ప్రవేశ పరీక్ష 23 ఏప్రిల్ 2023 న, 6,7,8,9వ తరగతిలో ప్రవేశానికి తేదీ 16 ఏప్రిల్ 2023న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

సీసీ కెమెరాలకు విరాళం అందజేత



సీసీ కెమెరాలకు విరాళం అందజేస్తున్న సర్వసమాజ్ కమిటీ

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలకు భీంగల్ సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో రెండు లక్షల ఏడు వేలు, ట్రాక్టర్ యూనియన్ లక్ష రూపాయల విరాళాలను ఎస్ఐ రాజ్‌భరత్‌రెడ్డికి శనివారం అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహాయపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్వ సమాజ్ కమిటీ, ట్రాక్టర్ యూనియన్‌లు ముందుకు రావడం అభినందనీయమని ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ కోరారు. విరాళాలు అందజేసిన వారిలో సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, కమిటీ నాయకులు, ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 132 కేసులు పరిష్కారం



కేసులను పరిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జ్

నవతెలంగాణ-ఆర్మూర్

జాతీయలోక్ అదాలత్ సందర్భంగా పట్టణ కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 132 కేసులు పరిష్కరించినట్టు మండల న్యాయ సేవాధికార చైర్ పర్సన్, సీనియర్ సివిల్ జడ్జ్ నసీం సుల్తానా తెలిపారు. సీనియర్ సివిల్ కోర్టుకు సంబంధించి సివిల్ ఒకటి, ప్రిన్సిపల్ జూనియర్ కోర్టుకు సంబంధించి క్రిమినల్ 12, సివిల్ 2, అడిషనల్ కోర్టుకు సంబంధించి క్రిమినల్ 27, ఎక్సైజ్ కేసులు 22, బ్యాంకు రికవరీ కేసులు 55 ఇరు పక్షాలు రాజీ చేసుకుని పరిష్కరించుకున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదుల కక్షిదారులు, సంబంధిత బ్యాంకు మేనేజర్లు, న్యాయ సేవ సిబ్బంది, కోర్టు పర్యవేక్షకుడు సూర్య ప్రభాకర్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్స్ కొండి పవన్‌కుమార్, జక్కుల శ్రీధర్, తలారి పోషన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నగేష్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన ధర్పల్లి కిషన్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటిపల్లి నగేష్ రెడ్డి శనివారం బాధిత కుటుంబానికి కలిసి పరామర్శించారు. కిషన్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. తనవంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కలిసిన వారితోపాటు ఇందల్‌వాయి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోత్కూరి నవీన్‌గౌడ్, డీసీసీ డెలిగేట్స్ వెంకటరెడ్డి, సుధాకర్, జంగిలి లక్ష్మి, పొలసాని శ్రీనివాస్, ఉప సర్పంచ్ భైరయ్య, కరుణాకర్, సురేందర్, మల్లేష్‌రెడ్డి, బద్దంరెడ్డి, నాయిని సాయిలు, సాయందర్, నారాయణ, రాజన్న, వీరేందర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- వైద్యాధికారి రాజ్‌కుమార్



అవగాహన కల్పిస్తున్న అధికారి

నవతెలంగాణ-ఎడపల్లి

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల పట్ల ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం మోస్రా మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో ఆయన అవగాహనా సదస్సును నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల పలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వేసవికాలం ఎండలు రోజురోజుకూ పెరుగుతున్నందున ఓరల్ హైడ్రోజన్ పౌడర్ ప్యాకెట్‌ను ప్రాధాన్యత గురించి అంగన్వాడీ టీచర్‌కు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, చిన్నారి బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని రేణుక మాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ సంఘం అధ్యక్షుడు సిద్ధ గౌడ్ మాట్లాడుతూ రేణుక మాత ఆలయ ఉత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని వండి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు.



అన్నదానం చేస్తున్న సభ్యులు

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్ర శివారు ప్రాంతంలో శనివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామ శివారు ప్రాంతంలో ఓ పూరి గుడిసెలో నలుగురు పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 15,840 స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై అనిల్ తెలిపారు. పేకాట ఆడటం చట్ట వ్యతిరేకమని, ఎవరైనా పేకాట ఆడితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిల్ హెచ్చరించారు.

నీటి సరఫరా పరిశీలన



నీటి సమస్య ఉన్న వీధులను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గండూర్ గ్రామంలో నీటి సరఫరాను ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నయీం స్థానిక సర్పంచ్ దేవిదాస్‌తో కలిసి శనివారం పరిశీలించినట్టు జేపీఎస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ నయీమ్ మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడినట్టు ఫిర్యాదు రావడంతో పరిశీలించినట్టు తెలిపారు. సర్పంచ్ దేవిదాస్ మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే షిండే నిధులు మంజూరు చేశారని, ప్రతిపాదనలు పంపాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశించినట్టు తెలిపారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్, జుక్కల్ సర్పంచ్ బొంపెలి రాములు, ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్ నయూమ్ తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాల్‌కు నివాళి

నవతెలంగాణ-లింగంపేట్

బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏకత్మతా మానవతావాదం సిద్ధాంత సృష్టికర్త ,అంత్యోదయ విధాన రూపకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివస్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జక్సాని దత్తురాములు, మండల ప్రధాన కార్యదర్శి వడ్ల రామ్ చందర్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యాబుద్దులు అలవర్చుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని కళాశాల ప్రిన్సిపాల్ భరత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నలంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థులు పట్టుదలతో తాము అనుకున్న గమ్యాన్ని చేరుకునేందుకు నిరంతరం పాటుపడాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన మంచి విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు భూమయ్య, శ్రీనివాస్, మురళి, మహిరాజ్, గోపి, సుధాకర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నానానికి వెళ్లి చెరువులో పడి ఒకరి మృతి

- మూడు రోజుల తర్వాత బయటకు వచ్చిన మృతదేహం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి మహిపాల్ (35) 09న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో గ్రామానికి సమీపంలో ఉన్న ఊరి చెరువులో స్నానానికి వెళ్ళి నీట మునిగి మృతి చెందినట్టు ఎస్సై కచ్చకాయల గణేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి మహిపాల్ గ్రామానికి సమీపంలో ఉన్న పూల చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. దీంతో నాటి నుంచి చెరువులో వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం మధ్యాహ్నం మృతదేహం నీటిపై తేలింది. మృతుని భార్య నల్లవెల్లి సుమలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.



ఘటనా స్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తా

నవతెలంగాణ-దోమకొండ

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ విభాగం ప్రచార కార్యదర్శి పిన్నం నాగేంద్ర వర్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి యూత్ విభాగం మండల ప్రచార కార్యదర్శి పదవిని ఇచ్చిన కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లోక్ అదాలత్‌లో సమాన న్యాయం

- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

ప్రతి ఒక్కరికి సమాన న్యాయం అందే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శనివారం జాతీయ లోకాదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గొడవలు కోర్టు ద్వారా పరిష్కారం అవుతాయని నమ్మకం ప్రజలకు ఉందని చెప్పారు. కక్షి దారులకు లీగల్ సర్వీస్ అథారిటీ తమ వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి కేసులు పెండింగ్లో ఉండడం వల్ల నష్టపోతారని చెప్పారు. పేద ప్రజలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం, సలహాలు లభిస్తాయని తెలిపారు. సమావేశంలో జిల్లా జడ్జి, చైర్మన్ శ్రీదేవి మాట్లాడారు. జిల్లా ప్రజలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గమే రాజమార్గంగా భావించాలని కోరారు. ప్రతి ఒక్కరికి న్యాయం పొందే హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి కిరణ్ కుమార్, న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కులమతాలకు అతీతంగా ఆదరించిన మహనీయుడు ఛత్రపతి శివాజీ

- విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే షకీల్ ఆమెర్

నవతెలంగాణ-బోధన్

తన రాజ్యంలో కులమతాలకు అతీతంగా అందరిని సోదర భావంతో ఆదరించిన మహనీయుడు చత్రపతి శివాజీ అని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అన్నారు. శనివారం బోధన పట్టణంలోని అంబేద్కర్ చౌరసాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బోధన్ పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో కొంతమంది మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారని అది సమంజసం కాదన్నారు. బోధన్ నియోజకవర్గంలో ప్రజలు కులమతాల కతీతంగా సోదర భావంతో మెలుగుతున్నారని అన్నారు. తన 9 ఏళ్ల చరిత్రలో ఏనాడు కులమతాలను ప్రోత్సహించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి, ఆర్డిఓ రాజేశ్వర్ , ఏఎంసీ చైర్మన్ విఆర్ దేశాయ్, కౌన్సిలర్ శరత్ రెడ్డి, భారసా పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

ప్రాణం తీసిన వివాహేతర బంధం

- వరుసకు సోదరులయ్యే వారే హంతకులు
- హంగర్గా శివారులో హత్య కేసు ఛేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి

నవతెలంగాణ-బిచ్కుంద

ఈనెల 9 న సాయంత్రం 5 గంటల సమయంలో జుక్కల్ మండలం హంగర్గా గ్రామ శివారులో కరుణం గుట్ట వద్ద మద్నూర్ మండలం అంతాపూర్ గ్రామానికి చెందిన వడ్సేవార్ గంగాధర్ (27) హత్యా కేసును పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. వివాహేతర బంధం తెలుస్తుదనే ఉద్దేశ్యంతో వరసకు సోదరుడు అయ్యే వ్యక్తి మరొకరి సాయంతో గంగాధర్‌ను హత్య చేసినట్టు డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి తెలిపారు. బిచ్కుంద మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మృతుడు వడ్సేవార్ గంగాధర్ భార్య రాణి, ముగ్గురు పిల్లలతో అంతాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. గంగాధర్ పని నిమిత్తం నిజామాబాద్, ఆర్మూర్, హైదరాబాద్‌కు ఒంటరిగా వెళ్లి కూలి పని చేస్తూ జీవనం కొనసాగించే వాడు. వడ్సేవార్ గంగాధర్‌కు వరుసకు సోదరుడైన మొక్కలవార్ గంగాధర్ వదిన వరుసైన రాణితో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు.

ఈ విషయం అంతాపూర్ గ్రామానికి వచ్చిన వడ్సేవార్ గంగాధర్‌కు తెలుస్తుందనే భయంతో మొక్కలవార్ గంగాధర్ వరుసకు సోదరుడైన పాలేవార్ అశోక్‌తో కలిసి పథకం ప్రకారం పొలానికి వెళ్లి వద్దామని ద్విచక్ర వాహనంపై జుక్కల్ మండలంలోని హంగర్గా గ్రామ శివారులోని కరుణం గుట్టకు తీసుకెళ్లి బండరాయితో కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య వడ్సేవార్ రాణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్పి తెలిపారు. 48 గంటల్లో హత్యా కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందికి డిఎస్పీ అభినందించారు. ఆయన వెంట బిచ్కుంద సీఐ కృష్ణ, జుక్కల్ ఎస్సై మురళి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. సొంతగూటికి చేరిన ఆయనకు శనివారం మాజీ ఎమ్మెల్యే గంగారాం తన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మేరకు క్రమశిక్షణతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం రావడానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు , శ్రీధర్ రెడ్డి , శివ పటేల్ , ప్రవీణ్ , అజయ్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మత్స్యసహకార సంఘం కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ.. నియామకపత్రాలు చూపుతున్న సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామ మత్స్య సహకార సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి సాయినాథ్ తెలిపారు. సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సంఘం సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులు పుట్ట సంజీవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు మగ్గిడి సాయిలు, కార్యదర్శిగా బెస్త మైపాల్, డైరెక్టర్లుగా మగ్గిడి సాయికుమార్, ప్రశాంత్, సంజీవులు, గోపాల్, రత్నాకర్, కిష్టయ్యను ఎన్నుకున్నారు. ఎన్నిక పత్రాన్ని కార్యవర్గ సభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామారెడ్డి

నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ పలు బాధిత కుటుంబాలను తమ వంతు సాయం చేసింది. మండలంలోని రెడ్డి పేటకు చెందిన మహమ్మద్ సకినా భర్తను కోల్పోయి, ఇల్లు లేక, ఎలాంటి ఆదాయం లేక అనారోగ్యంతో, కొడుకును పోషిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నా రెడ్డి మోహన్‌రెడ్డి స్పందించి రూ, 2000, క్వింటాల్ బియ్యం, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నరస గౌడ్ రూ, 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మండల కేంద్రంలో కుమ్మరి రమేష్, కుమ్మరి ఆటో రమేష్‌లు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను మోహన్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇరు కుటుంబాలకు 50 కేజీల బియ్యాన్ని, రూ.2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ మద్దికుంట నర్సాగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధన్సింగ్, నాయిని నర్సింలు, కుమ్మరి శంకర్, చింతకుంట కిషన్, నామాల రవి, గొల్లపల్లి మహేష్, ఇర్షాద్, అంబాయి ప్రసాద్, వడ్ల లక్ష్మీరాజం, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.



బియ్యం, నగదు సాయం అందజేత

పోలీస్ పహారా మధ్య కూల్చివేతలు



జేసీబీతో కూల్చివేతలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలో మురికి కాలువల నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న నిర్మాణాల కూల్చివేతల ప్రక్రియ మూడవరోజు శనివారం పోలీసుల భారీ బందోబస్తు మధ్య నిర్వహించారు. మాజీ సర్పంచులు నాగభూషణం గౌడ్, నరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డిలు కూల్చివేత పనులు మూడు రోజులు ఆపాలని పాలకవర్గ సభ్యులకు సూచించగా.. ఇప్పటికే కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయని, కూల్చివేత పనులు, మురికి కాల్వ నిర్మాణ పనులు ఆపడం భావ్యం కాదని, పట్టణ ప్రజలు పనులు ఆపితే తమపై తిరగబడతారని పట్టణ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు చెప్పడంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఎలాంటి ఆవాచనీయ సంఘటనలు జరగకుండా సీఐ తిరుపయ్య, రాజంపేట ఎస్సై రాజు, భారీ పోలీసుల బందోబస్తుల మధ్య డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామనికి చెందిన లింగన్న వాళ్ళ అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు తదితరులు ఉన్నారు.

దళితబంధుతో స్వయం సమృద్ధి

- యూనిట్లను పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



ఆర్మూర్‌లో డెయిరీని పరిశీలిస్తున్న చైర్మన్ బండ శ్రీనివాస్, ఈడీ రమేశ్

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ శనివారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఎస్సీ కుటుంబాల సమగ్ర అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం యూనిట్లను పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తో కలిసి మోర్తాడ్ మండలం దొన్పాల్ గ్రామంలో దళిత బంధు పథకం కింద పత్రి భాస్కర్ ఏర్పాటు చేసుకున్న డ్రోన్ స్ప్రేయర్ యూనిట్‌ను పరిశీలించారు. డ్రోన్ సహాయంతో పంటలకు క్రిమిసంహారక మందు పిచికారీ చేస్తున్న విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించారు. డ్రోన్ స్ప్రేయర్ పనితీరు గురించి, దీని ద్వారా ఆర్జిస్తున్న లాభాలు, రైతుల నుండి లభిస్తున్న స్పందన గురించి లబ్ధిదారుడిని చైర్మన్ శ్రీనివాస్ వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, ఆర్మూర్ పట్టణంలో దళిత బంధు లబ్ధిదారు అయిన తీగల శంకర్ నిర్వహిస్తున్న డెయిరీ యూనిట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీ కుటుంబాల స్థితిగతుల్లో సమూలమైన మార్పులు తేవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మరెక్కడా లేనివిధంగా రాష్ట్రంలో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ పథకం కింద లబ్ధిదారులకు పెద్ద ఎత్తున ఆర్థిక తోడ్పాటును సమకూరుస్తూ, యూనిట్లను ఏర్పాటు చేయిస్తుండడంతో అనేక కుటుంబాలు స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

విలేకరులు కావలెను

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి, సామాజిక స్పృహతో స్పందించే ఉత్సాహం.. అవినీతి, అక్రమాలను వెలికితీసే ధైర్యం, ప్రశ్నించేతత్వం, ప్రజాసమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా..? ఆ అవకాశాన్ని 'నవతెలంగాణ' కల్పిస్తోంది. ఖాళీ మండలాల్లో భర్తీకి ఆహ్వానిస్తోంది

ఖాళీ మండలాలు

నిజామాబాద్ జిల్లా	కామారెడ్డి జిల్లా
1. బోధన్‌టౌన్	1. కామారెడ్డి రూరల్
2. వేల్పూర్	2. బాన్సువాడ రూరల్
3. బాల్కొండ	3. మాచారెడ్డి
4. రుద్రూర్	4. బీర్కూర్
	5. బీబీపేట్

కామారెడ్డి, బాన్సువాడ కేంద్రాలుగా పనిచేసేందుకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.

ఇంటర్వ్యూ తేదీ : 12.02.2023
సమయం : ఉదయం 11 గంటలకు
అడ్రస్ : నవతెలంగాణ దినపత్రిక కార్యాలయం సుభాష్‌నగర్. ఎస్‌బిఐ పక్కన, నిజామాబాద్.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9494573764, 9490099408

నీలాలో కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామపంచాయతీ ఆవరణలో మొదటి విడతలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని డాక్టర్ కావ్య పేర్కొన్నారు. జనవరి 19 నుంచి ఇప్పటివరకు సుమారు 400ల మంది వరకు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేసినట్టు వివరించారు.


కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు

15 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్

నవతెలంగాణ-నిజామాబాద్

తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు 2022-23 విద్యా సంవత్సరంకు గాను ఈ నెల 15వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు మూడు దశలలో జిల్లాలోని జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు (ప్రయోగాత్మక పరీక్షలు) నిర్వహించనున్నట్టు జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మొదటి విడుత, 21వ తేదీ నుంచి 25 వరకు రెండవ విడుత, ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి రెండవ తేదీ వరకు మూడవ విడుతలో జిల్లాలోని ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల కోసం ఎంపిక చేసిన జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించనున్నట్టు పేర్కొశారు.

క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్

నవతెలంగాణ-ఆర్మూర్

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ అన్నారు. శనివారం పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్రీడల వలన క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు ఈ టోర్నమెంట్‌తో పండుగ వాతావరణాన్ని ఏర్పరచారని అన్నారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించి అట్టహాసంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు మానస గణేష్ మాట్లాడుతూ.. క్రీడలు ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో తమ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో తెలంగాణ పేరు నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారులకు వసతి కల్పించిన విజయ్ హైస్కూల్ పాఠశాలలకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ నివేదిక సమర్పించారు. కార్యక్రమానికి ముందుగా జిల్లా, రాష్ట్ర క్రీడా పతాకాలను ఆవిష్కరించి క్రీడాకారుల చేత అతిథులు గౌరవం వందనం స్వీకరించి ముఖ్యఅతిథి క్రీడలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 ఉమ్మడి జిల్లాల నుంచి బాలుర జట్లు 09, ఉమ్మడి జిల్లాల నుంచి 09 బాలికల జట్లు పాల్గొన్నట్టు ప్రధాన కార్యదర్శి శ్యాం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి ముత్తన్న, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి మల్లేష్ గౌడ్, బాల్ బ్యాట్మెంటన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు వీరభద్రరావు, జాయింట్ సెక్రటరీ దుర్గయ్య బయన్న, జిల్లా కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి, జిల్లా సంఘం బాధ్యులు సురేందర్, నాగేష్, సురేష్, మాధురి, భాగ్య వినోద్, రాజేష్, వ్యాయమా ఉపాధ్యాయులు రమణ, సంతోష్ ఠాగూర్, చిన్నయ్య భాగ్య, మధు, భూపతి, రాజేందర్, రాజేశ్వర్, నిఖిత, నరేంద్ర, నాగేష్, ధరంపురి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బాలికలకు చదువుతోపాటు
స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ అవసరం

- బోధన్ ఎమ్మెల్యే సతీమణి అయెూషా ఫాతిమా


స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివే బాలికలకు చదువుతోపాటు స్కౌట్స్ అండ్ గర్ల్స్ శిక్షణ తప్పక అవసరమని బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి ఫాతిమా అయేషా బేగం అన్నారు. శనివారం మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఆమె స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎస్ఎస్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. అంతకుముందుగా ఎమ్మెల్యే సతీమణి ఫాతిమా అయేషా బేగంకు కళాశాల ప్రిన్సిపాల్ సుహాసినితో పాటు అధ్యాపక బృందం బాలికలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయేషా బేగం మాట్లాడారు. విద్యార్థులు బాల్య దశ నుంచే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి వారి ఉజ్వల భవిష్యత్తుకు ముందడుగు వేసుకోవాలని సూచించారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణ, అంకితభావం, పరిస్థితులకు తగ్గట్టుగా నడుచుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆమె అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ లేని జీవితం వ్యర్థమని పేర్కొన్నారు. బాలికలకు ఇది మరింత ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి వెంకట రాములు, ఆర్గనైజింగ్ కమిషనర్ సాయిలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్ రాజు, బోధన్ ఏఎంసీ డైరెక్టర్ ప్రభావతి, ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మాధురి, నవీన్‌బాబు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలి

- డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్


మాట్లాడుతున్న వినోద్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నోటిఫికేషన్, రాత పరీక్ష, పరీక్షా ఫలితాలు అన్నీ కూడా పాత పెన్షన్ సమయంలోనే వచ్చాయని, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియామక ప్రక్రియలో జాప్యం కారణంగా డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు కొత్త పెన్షన్ విధానం (సీపీఎస్)లోకి వచ్చిందని తెలిపారు. ఫలితాలు పూర్తయి ప్రభుత్వ జాప్యం వలన సీపీఎస్ పరిధిలోకి వచ్చిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం 2020 ఫిబ్రవరిన ఒక మెమో ఆధారంగా కేంద్రంలోని అన్ని శాఖలలోని ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను ఎవరైతే ప్రభుత్వ జాప్యం వలన సీపీఎస్ పరిధిలోకి వచ్చారో అలాంటి అందరికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. కావున ఉద్యోగస్థుల భాగస్వామ్యంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోనైనా దాదాపు 9000 మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో ఆధారంగా పాత పెన్షన్ వర్తింపజేయాలన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో త్వరలో కలెక్టరేట్‌ల వద్ద, హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అంబెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి కనకపురం రవీందర్, కోశాధికారి సురేందర్, ఉపాధ్యక్షులు స్వప్న, పావని, భవాని, శ్రీనివాస్, మాణిక్యం, నర్సారెడ్డి, మురళి, పరమేశ్వర్, గంగాధర్, రామకృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నైతికతతో కూడిన విద్య అవసరం..

- మాతపితా పూజోత్సవంలో తాడూరి ప్రవీణ్



తాడూరి ప్రవీణ్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ-నవీపేట్

ప్రస్తుత సమాజంలో నైతికతతో కూడిన విద్య ఎంతో అవసరం అని మోటివేషనల్ వక్త తాడూరి ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మాతాపిత కృతజ్ఞతా మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోటివేషనల్ వక్త తాడూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. మాతా పితా కృతజ్ఞత మహోత్సవ కార్యక్రమంతో పిల్లల్లో కుటుంబ విలువలు పెరిగి ఆనాటి సంస్కృతి నేర్పిన విలువలు అందుతాయని అన్నారు. జీతాల విలువలు జీవితాలను మారుస్తున్నాయని ఇటువంటి పరిస్థితుల్లో మాత పిత పాదపూజ లాంటి కార్యక్రమం రానున్న తరాలకు మార్గదర్శనం చూపుతుందని అన్నాడు. బట్టి చదువులు కుటుంబం, సమాజం పట్ల అవగాహన కల్పించవని తెలిపారు. తమ పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారో ఫోన్‌లలో ఎటువంటి యాప్స్ వాడుతున్నారో నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల పట్ల ప్రేమ వాత్సల్యం పెంపొందించే విధంగా పాదస్పర్శతో ఆశీర్వచనం పొందే మాత పితా కృతజ్ఞత పూజోత్సవ కార్యక్రమం పిల్లల్లో ఉన్నతమైన భావాలను పెంపొందిస్తుందని ఎంఈఓ గణేష్‌రావు అన్నారు. కనుల పండగగా జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. తల్లిదండ్రులు ఆటలు అడగా గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. అనంతరం అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజారెడ్డి, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, గోవర్ధన్ పంతులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్ రాజీనామా చేయాలి

- మార్కెట్‌ను సందర్శించిన రైతు నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/జక్రాన్‌పల్లి

ఎంపీ పదవికి రాజీనామా చేయాలని, పసుపు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర రైతుల సంఘం అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు అన్నారు. పసుపు పంటను ఏడాది పాటు రైతులు కష్టం చేసుకుని పండించిన పంటకు ప్రభుత్వాలు, పసుపు రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోటపాటి ఆధ్వర్యంలో పసుపు రైతు నాయకులు, నిజామాబాద్ మార్కెట్ యార్డును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో 40 వేల మంది రైతులు 50వేలకు పైగా ఎకరాలలో సాగు చేసిన పసుపు పంటకు ధర రాక పోగా రోజురోజుకు ధర పడిపోతున్న నేపథ్యంలో 'తెలంగాణ పసుపు రైతుల సంఘం' నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు కల్పించుకొని గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పసుపు పంటకు మద్దతు ధర, పసుపు బోర్డు తేవడంలో విఫలమైన నిజామాబాద్ ఎంపీ వెంటనే స్పందించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రెండు సంవత్సరాల క్రితం కొద్దిగా ధర వచ్చినప్పుడు, ఎంపీ తన వలనే ధర వచ్చింది. స్పెషల్ వ్యాగన్‌లు పెట్టి పసుపును బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేయడం వల్లనే ధర వచ్చింది అని ఆరోజు ప్రకటనలు ఇచ్చుకొన్నారని, ప్రస్తుతం రూ.4000 వేలు 5000 కంటే ఎక్కువ ధర రావడం లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా రూ.6800 ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌కు ఆదేశాలు ఇచ్చి రూ.10వేలు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తే రైతులకు ఊరట కలుగుతుందని అన్నారు. కేంద్రానికి ఎంఎస్పీ కింద కొనుగోలుకు డిమాండ్ చేస్తూ లేఖ పంపాలని కోరారు. మార్క్‌ఫెడ్‌కు జరిగే నష్టాన్ని కేంద్రం, రాష్ట్రం చేరో సగం పంచుకొనే వీలు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతు నాయకులు డిమాండ్ చేశారు. ఎంపీ అరవింద్ వెంటనే కేంద్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయింపచేసి పసుపు బోర్డు తేవాలని, రైతుల సమస్యలకు ఎంపీ బాధ్యత వహించాలని లేదా భవిష్యత్తులో ఎంపీకి పసుపు రైతుల తగిన గుణపాఠం చెబుతారని కోటపాటి హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి, జిల్లా అధ్యక్షులు పాట్కారి తిరుపతిరెడ్డి, మంథని నవీన్‌రెడ్డి, నక్కల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నిజామాబాద్‌సిటీ : పసుపు పంటను పరిశీలిస్తున్న నాయకులు

పసుపు పంటకు మద్దతు ధర ఇవ్వాలి..

జక్రాన్‌పల్లి : పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలని, అలాగే దళారీ వ్యవస్థను నియంత్రించాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసినట్టు వైయస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ రూరల్ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి తెలిపారు. తెలంగాణలోనే అత్యంత పసుపు పంటకు పెద్ద మార్కెట్ అయిన నిజామాబాద్ గంజిలో పసుపు రైతులకు మద్దతుధర కోసం నిజామాబాద్ జిల్లా పసుపు రైతుల సంఘం అధ్యక్షుడు పాటుకూరి తిరుపతిరెడ్డి ఇతర రైతులతో మార్కెట్‌ను సందర్శించి మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశంకు వినతిపత్రాన్ని అందజేశారు.

24 గంటల కరెంటు ఇవ్వాలి

- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

24 గంటల కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని టీపీసీసీ కార్యనిర్వాహణ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ నందు పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..

గతంలో రాష్ట్రంలో కరెంటు కోతలు ఉన్నప్పుడు దానిని అధిగమించడానికి రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి ప్రాజెక్టులను పూర్తి చేశారని, ఆ ప్రాజెక్టులను చూసి కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలు కరెంటు ఇస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు, పంట పొలాలు 10 గంటలకు పైగా కరెంటు ఇవ్వడం లేదని, 24 గంటల కరెంటు అనేది కేవలం మాటల వద్దనే ఆగిపోయిందని ఆయన అన్నారు. గతంలో పసుపు ధర రూ.8వేలు ఉన్నప్పుడు ఎంపీ అరవింద్ తన కృషి అన్నాడని, ప్రస్తుతం పసుపు ధర రూ.4వేలకు పడిపోయిందని, ఇప్పుడు ఎంపీ అరవింద్, బీజేపీ కృషి ఎటు పోయిందని ప్రశ్నించారు. అదే పసుపు బోర్డు ఉండి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. రైతులు ఒక సంవత్సరం ఓపిక పడితే రాహుల్ గాంధీ వరంగల్‌లో చెప్పిన విధంగా పసుపు పంటకు రూ.12వేల మద్దతు ధరను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ముప్పా గంగారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామర్తి గోపి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విక్కి యాదవ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాజా నరేందర్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసా, 38వ డివిజన్ కార్పొరేటర్ గడుగు రోహిత్, మైనారిటీ నగర అధ్యక్షులు అబ్దుల్ ఏజాజ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, పవన్, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేష్ కుమార్‌గౌడ్

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

317 జి.ఓ. ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను తమ స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 317 జీవో బాధితులు శనివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఫ్) రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు డి.సత్యానంద్‌ను నిజామాబాద్ రూరల్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని టీఎస్ యూటీఫ్ జిల్లా కమిటీ పక్షాన ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.రమేష్ అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు కేటాయించేవరకూ పోరాటం ఆగదని అన్నారు. ఉద్యమాలతో పోరాటాన్ని ఆపలేరని హెచ్చరించారు.


అరెస్టయిన డి.సత్యానంద్

బషీరాబాద్‌లో పోలీస్ కళాజాత


మాట్లాడుతున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో పోలీస్ కళాజాత బృందం సభ్యులు ప్రదర్శన నిర్వహించారు. కమ్మర్‌పల్లి ఏఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో కళాజాత బృందం సభ్యులు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో మూఢ నమ్మకాల గురించి, ఆన్‌లైన్ మోసాలపై, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం మూలంగా జరిగే ప్రమాదాల గురించి, గంజాయికి అలవాటు పడిన యువత పెడదోవ పడుతున్న తీరుపై పాటలు, నాటికల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ.. ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మూఢనమ్మకాలను నమ్మి ఇళ్ళను గుళ్ళు చేసుకోవద్దు అన్నారు. యువత గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి మూలంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరిపిన, సేవించినట్టు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అటువంటి వారిపై చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసి రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్కరం అశోక్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బైకాని ముఖేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బైకాని మహేష్, నాయకులు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ దేవేందర్, బందెల రాజు, భూమేష్, బమేష్, జీ రాజు, అబ్బాస్, నేల్ల రమేష్, ఆర్.పి.రాజు, మురళి, బాశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఖాతాల నుంచి కేంద్ర నిధులు ఖాళీ చేస్తున్న రాష్ట్రం


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

గ్రామ పంచాయతీలకు కేంద్రం కేటాయిస్తున్న నిధులను ఖాతాల నుంచి రాష్ట్రం లాక్కుంటూ గ్రామాల్లో సర్పంచులు కనీస సౌకర్యాలు కల్పించకుండా అడ్డుకుంటుందని బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి గంగారెడ్డి అన్నారు. మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో సర్పంచ్ సరీన్ అధ్యక్షతన కార్నర్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారంపల్లి గంగారెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరకు కేంద్రం నిధులు కేటాయిస్తే రాత్రికి రాత్రే దొంగతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టే సమయం వచ్చిందని అన్నారు. నాళేశ్వర్ గ్రామం గోదావరి గడ్డపై ఉన్న కరెంటు కోతలతో వ్యవసాయానికి నీరందక ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే నాయకులు వచ్చి పంట పొలాల్లో చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు, రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వమే సాయంతోనే కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఇటువంటి దొకేబాజ్ పనులను ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీ ఆయా కార్పొరేషన్‌లలో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదో ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి శ్రీధర్, ఎంపీటీసీ రాదా, బందెల ఆనంద్, రామకృష్ణ, పిల్లి శ్రీకాంత్, వంశీ మోహన్, ముప్వ నాగేశ్వరరావు, నారాయణరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జిలో బూతులు అధ్యక్షులు పాల్గొన్నారు.